# DAILY SLOKAS

## 1. గణపతి శ్లోకం

వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ ।
నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా ॥

Vakratunda Mahakaya Surya Koti Samaprabha |
Nirvighnam Kuru Me Deva Sarva Karyeshu Sarvada ||

అర్థం: ఓ గణపతీ! నీ రూపం సూర్యుడిలా ప్రకాశిస్తుంది. నా పనులన్నీ అడ్డంకుల్లేకుండా జరగాలని కోరుకుంటున్నాను.

## 2. దీపం జ్యోతి శ్లోకం

దీపం జ్యోతి పరబ్రహ్మ, దీపం సర్వతమోపహః |
దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీప నమోస్తుతే ||

Deepam Jyoti Parabrahma, Deepam Sarvatamopahah |
Deepena Sadhyate Sarvam, Sandhyadeepa Namostute ||

అర్థం: దీపం వెలుగు స్వరూపమైన పరబ్రహ్మ, దీపం సమస్త చీకటిని (అజ్ఞానాన్ని) పోగొడుతుంది.

## 3. సరస్వతి వందన

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిః భవతు మే సదా ॥

Saraswati Namastubhyam Varade Kamarupini |
Vidyarambham Karishyami Siddhir Bhavatu Me Sada ||

అర్థం: ఓ సరస్వతీ దేవి! నేను విద్యను ప్రారంభిస్తున్నాను. ఎల్లప్పుడూ నాకు జ్ఞానం, విజయాన్ని ప్రసాదించు.

## 4. గురు శ్లోకం

గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్ దేవో మహేశ్వరః ।
గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ॥

Gurur Brahma Gurur Vishnuh Gurur Devo Maheshwarah |
Guruh Sakshat Parabrahma Tasmai Shri Gurave Namah ||

అర్థం: గురు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల రూపం. ఆయనకు నా నమస్కారం. ఆయనే పరమాత్మ.

### 5. సూర్య నమస్కార శ్లోకం
జపాకుసుమసంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోఽరిం సర్వపాపఘ్నం ప్రణతోఽస్మి దివాకరమ్ ॥

Japākusuma saṅkāśaṃ kāśyapēyaṃ mahādyutim |
Tamō'riṃ sarva pāpaghnaṃ praṇatōsmi divākaram ||

అర్థం: జపా పుష్పంలా ప్రకాశించే సూర్యదేవా! పాపాలను తొలగించే నిన్ను నమస్కరిస్తున్నాను.

### 6. లక్ష్మీ శ్లోకం
నమస్తేస్తు మహామాయే శ్రీపీఠే సురపూజితే ।
శంఖచక్రగదాహస్తే మహాలక్ష్మి నమోఽస్తు తే ॥

Namastestu Maha-Maye, Shri-Peethe Sura-Pujite |
Shankha-Chakra-Gada-Haste, Maha-Lakshmi Namostu Te ||

అర్థం: ఓ మహాలక్ష్మీ దేవి! నీకు నమస్కారం. నీవు శంకం, చక్రం, గదాను ధరించి ఉన్నావు.

### 7. హనుమాన్ శ్లోకం
అంజనేయ మతిపాటలాననమ్ కాంచనాద్రి కమనీయ విగ్రహమ్ ।
పారిజాత తరుమూల వాసినం భవయామి పావన నందనమ్ ॥

Anjaneya mati pāṭalānanam kānchanādri kamanīya vigraham |
Pārijāta taru mūla vāsinam bhāvayāmi pāvana nandanam ||

అర్థం: ఓ అంజనేయ స్వామీ! బంగారంలా ప్రకాశించే నీ రూపం నాకు రక్షణ ఇవ్వాలి.

### 8. శుభోదయం శ్లోకం
కరాగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతీ ।
కరమూలే స్థితా గౌరీ ప్రభాతే కరదర్శనం ॥

Karagre Vasate Lakshmi, Karamadhye Saraswati |
Karamule Sthita Gauri, Prabhate Karadarshanam ||

అర్థం: చేతుల చివరలో లక్ష్మీ, మధ్యలో సరస్వతి, మూలంలో గౌరీ నివసిస్తారు. ఉదయం లేవగానే వీరిని స్మరించాలి.

# DAILY SLOKAS

**9. భూమి ప్రార్థన**
సముద్రవసనే దేవీ పర్వతస్థనమండలే ।
విష్ణుపత్ని నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వ మే ॥
Samudra Vasane Devi Parvata Stana Mandale |
Vishnu Patni Namastubhyam Pada Sparsham Kshamasva Me ||

అర్థం: ఇది మనం భూమిపై నడవబోతున్నప్పుడు, భూమాతకు క్షమాపణతో కూడిన నమస్కారం చేసే శ్లోకం.

**10. స్నానానికి వెళ్లినప్పుడు**
గంగే చ యమునే చైవ గోదావరీ సరస్వతీ
నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు||
Gange cha Yamune chaiva Godavari Saraswati |
Narmade Sindhu Kaveri Jalesmin Sannidhim Kuru ||

అర్థం: నిత్యం నదీస్నానం చేసే అవకాశం ఉండదు కదా..అందుకే ఆయా నదులను మనం స్నానం ఆచరించే నీటిలోకి ఆవాహనం చేసుకునేందుకు ఈ శ్లోకం పఠిస్తారు.

**11. శాంతి శ్లోకం**
ఓం సహనా వవతు । సహనౌ భునక్తు ।
సహవీర్యం కరవావహై । తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై ॥
Om Sahana Vavatu | Sahano Bhunaktu |
Sahaveeryam Karavavahai | Tejasvina Vadhitamastu Ma Vidvishavahai ||

అర్థం: మనిద్దరినీ దేవుడు రక్షించుగాక, కలసి కృషి చేయగాక, మన జ్ఞానం ప్రకాశించుగాక.

**12. మంగళ శ్లోకం**
ఓం మంగళం భగవాన్ విష్ణుః మంగళం మాధవో హరి ।
మంగళం పుండరీకాక్షః మంగళాయ తనో హరి ॥
Om Mangalam Bhagavan Vishnuh Mangalam Madhavo Hari |
Mangalam Pundarikakshah Mangalaya Tano Hari ||

అర్థం: ఓ విష్ణు దేవా! నీ దయతో నా రోజు మంగళంగా ఉండాలని కోరుకుంటున్నాను.